www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | శుక్రవారం | 15 నవంబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :06 వేల : 5.00




## ఎమ్మెల్యే అభ్యర్థుల కనీస వయస్సు

# 21 ఏళ్ళకు కుదింపు



- రాజ్యాంగ సవరణ జరిగేలా అసెంబ్లీలో తీర్మానం
- డిప్యూటీ సిఎం భట్టి, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన
- విద్యార్థులకు నాసిరకం భోజనం సరఫరా చేస్తే జైలుకే
- విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి భవిష్యత్కు బాటలు : సిఎం

హైదరాబాద్,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయస్సు 25 ఏళ్ల నుంచి 21వ సంవత్సరానికి తగ్గించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికి సంబంధించి రాజ్యాంగ సవరణ జరిగేలా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానాన్ని ప్రవేశ పెట్టాలని డిప్యూటీ సిఎం భట్టి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధరాబాబుకు సిఎం సూచించారు. 21 ఏళ్లు నిండిన వారు ఐఎఎస్, ఐపిఎస్లుగా పని చేస్తున్నప్పుడు, 21 ఏళ్లు నిండిన వారు ఎంఎల్ఎ లుగా కూడా రాణిస్తారని తాను బలంగా నమ్ముతున్నానని సిఎం అన్నారు. హైదరా బాద్ లోని ఎల్.బి స్టేడియంలో గురువారం నిర్వహించిన బాలల దినో త్సవ వేడుకలకు సిఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్రావు, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, సిఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి శాంతికుమారితో పాటు ఎంఎల్ఎలు, ఎంఎల్సీలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అంగన్వాడీ విద్యార్థుల కోసం ప్రత్యేక యూనిఫామ్, పాఠ్యపుస్తకాలను **మిగతా 2 లో..**



# తొలుత జీవనోపాధి

## తర్వాతే మూసీ పునరుజ్జీవం

- ప్రతి బాధితుడికీ సంపూర్ణ పరిహారం చెల్లించాలి
- ప్రభుత్వానికి మేధావులు, సామాజికవేత్తలు, సిపిఐ నాయకులు సూచన
- సర్కార్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం, మూసీ ప్రక్షాళన అంటే ఇళ్లను కూలగొట్టడం కాదని ప్రభుత్వం గ్రహించాలి
- 'హైడ్రా కార్యకలాపాలు - మూసీనది ప్రక్షాళన - పేద, మధ్యతరగతి బాధితులకు ప్రత్యామ్నాయం'పై సదస్సులో వక్తలు

హైదరాబాద్,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : ప్రతి బాధితుడికి సంపూర్ణమైన పరిహారం చెల్లించ డంతో పాటు జీవనోపాధినిచూపిన తర్వాతే మూసీ పునర్జీవం చేపట్టాలని ప్రభుత్వానికి పలు వురు మేధావులు, సామాజికవేత్తలు, సిపిఐ నాయ కులు సూచించారు.మూసీ పునరుజ్జీవ ప్రక్రియతో ప్రభావితం కానున్న బాధితులతో ముందుగా ప్రభుత్వం చర్చించాలని వారు సూచించారు. ఈ సందర్భంగా బాధితుల తమ బాధలను, సమస్య లను పూర్తిగా మానవీయ కోణంలో పరిష్కరించాలన్నారు. జీవ నది అయిన మూసీ నదిని పునరుజ్జీ వింప జేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఇందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తు న్నామని, అయితే మూసీ ప్రక్షాళన అంటే కేవలం ఇళ్లను కూలగొట్టడం కాదని



ప్రభుత్వం గ్రహించా లని వారు పేర్కొన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ లోని దేశోద్ధరక భవన్ లో సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో "హైడ్రా కార్యకలాపాలు – మూసీ నది ప్రక్షాళన– పేద, మధ్య తరగతి బాధితులకు ప్రత్యామ్నాయం' అంశంపై గురువారం **మిగతా 2 లో..**



# రిజర్వేషన్లు, నిధులు పెరగాలంటే కులగణన అవసరం

హైదరాబాద్,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : జనాభా దామాషా ప్రకారం నిధులు కేటా యించాలన్నా, జనాభా ప్రకారం 50 శాతం రిజర్వేషన్లను పెంచాలన్నా కులగ ణన అవసరమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవ కాశాలు తలుపు తట్టాలంటే కులగణన చేప ట్టాలని, సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కులగణన సర్వే జరుగుతు న్నదని వివరించారు. 2025లో కేంద్రం చేపట్టబోయే జనగణనలో కులగణన ఉండేలా ఒత్తిడి తీసుకురావాలని, తద్వారా రాజకీయంగా రిజర్వేషన్ పెరిగే అవకా శాలు ఉంటాయని వివరించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, ఉద్యోగ భర్తీ లలో క్రీడాకారులకు రిజర్వేషన్లు కల్పిం చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కులగ ణన ద్వారా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండబోదని, దీనిపై అపోహలు పెట్టుకోవద్దని, ఎవరి సంక్షేమ పథకాలను తొలగించ బోమని సిఎం భరోసానిచ్చారు. ఈ అంశంపైన కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు నిరు ద్యోగులను పట్టించుకోలేదని, కనీసం అశోక్ నగర్, దిల్సుఖ్నగర్ లోని కోచింగ్ సెంటర్ల వైపు కూడా వారు చూడలేదని మండిపడ్డారు. ఇటువంటి వారి కుట్ర లను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

# వర్కింగ్ జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం

- డెహ్రాడూన్ ఎస్ ఇ సి మీటింగ్ లో ఐజెయు అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి డిమాండ్



హైదరాబాద్,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : దేశంలో వర్కింగ్ జర్నలి స్టుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావా లని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో 'ఫోర్త్ ఎస్టేట్'గా పరిగ ణించే వ్యవస్థలో వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులపై రక్షణ లేకుండా పోతున్నదని, నిత్యం వ్యాపారులు, రాజకీయ నాయకులు, మాఫియా ముఠాల నుంచి దాడులు పెరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు తగిన చర్యలు లేకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలి స్టులకు స్వేచ్ఛ కావాలని, అందుకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటిస్తున్న పాలకులు జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురాకపోవడం విచారకర మన్నారు. ఐజేయు కార్యవర్గ సమావేశాలు గురు వారం ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్ లో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభ మయ్యాయి. ఐజెయు అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తరాఖండ్

# తొలుత జీవనోపాధి తర్వాతే మూసీ పునరుజ్జీవం



కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్లో ప్రొఫెసర్ జి.హరగోపాల్, ఎంఎల్సి ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎంఎల్సి ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, ప్రముఖ సంపాదకులు కె.శ్రీనివాస్, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ప్రసంగించారు. సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్.బాలమల్లేష్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వివిఎస్.బోస్, ఈటి నరసింహ వేదికపై ఆశీనులయ్యారు.

ప్రత్యామ్నాయ అభివృద్ధి నమూనా అవసరం : ప్రొఫెసర్ హరగోపాల్ ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం అభివృద్ధి నమూనా అనేది పెట్టుబడి వ్యవస్థ చుట్టూ తిరుగుతోందని, ఆ వ్యవస్థే పాలకులను శాసిస్తున్నదని, ప్రస్తుతం తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం ప్రభుత్వాన్ని నడుపుతోందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూ సీ ప్రక్షాళనలో కనీసం ప్రభుత్వం తమతో చర్చలు జరిపిందని, మూ సీ పునరుజ్జీవనం ఎంత అవసరమే ప్రజలకు ముందు అవగాహన కల్పించి, వారిని చైతన్యం చేయాలని, ఎదురయ్యే సమస్యలను ముం దుగా అంచనా వేసేందుకు ప్రజలతో చర్చించాలని సూచించామని ఆయన వెల్లడించారు. గత పదేళ్ళలో హైదరాబాద్ విధ్వంసం జరిగింద న్నారు. నాటి పాలకుల అభివృద్ధికి ప్రత్యామ్నాయాన్ని చూఅలన్నా. ప్రజలు నిజంగానే మురికి కూపంలో జీవిస్తున్నారని, ఇది సరైంది కాదని, వారికి ప్రత్యామ్నాయం చూప డంతో పాటు జీవనోపాధి లభించే వరకు నెలకు రూ.10 వేల చొప్పున అంజేయాలని సూచించామని, అయితే ఇవేమి పట్టించుకోకుండా ప్రభుత్వం తొందరపాటు చర్యలతో సమస్య మరింత జఠిలమైందన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, పారిశ్రామికాభివృద్ధి, ఎథనాల్, ఫార్మాకంపెనీల విషయాలలో తెలంగాణ ప్రభుత్వం మొత్తంగా అభివృద్ధి నమూనాపై పునరాలోచన చేయాలన్నారు. పెద్ద పరిశ్రమలే అభివృద్ధి కాదని, కుటీర, చిన్న పరిశ్రమల ద్వారా ప్రజలకు ఉపాధి, సంపద సమకూరుతుందన్నారు. నగర సుస్థిర అభివృద్ధికి బాటలు వేయాలి ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ నగరంలోని ప్రజలందరికీ ఇక్కడ జీవించే హక్కు (రైట్ టు సిటీ) ఉందని, అయితే ఆ జీవనం మురికి కూపంలో కాకుండా ఆహ్లాదకరమైన కాలుష్యం లేని వాతావర ణంలో స్వచ్ఛమైన గాలి, నీరు, విద్య, వైద్యంతో కూడిన సౌకర్యాలతో కూడినదై ఉండాలన్నారు. 'సర ళీకృత విధానాలు అమల్లోకి వచ్చినప్పటి నుంచి నగర అభివృద్ధి అనేది ప్రజల కోసం కాకుండా పెట్టుబడు లను ఆకర్షించడం కోసమే అన్నట్లుగా మారిపో

యింది. నగరంలో ఒక సుస్థిర అభివృద్ధి జరగాలి. అది అందరికీ ఆమోదయోగ్యమైన దిగా ఉండాలి. ఆ అభివృద్ధిలో తాను కూడా ఓ భాగస్వామిని అనే భావన కలగాలి' అని కోదండరామ్ అన్నారు. మూసీ పునరుజ్జీవానికి ముందు ప్రభుత్వం పేదలు, మధ్యతర గతి బాధిత ప్రజలను ఒప్పించి, మెప్పించాలన్నారు. మూసీ నది దుస్థితికి మూడు ప్రభుత్వాలూ కారణమే: కె. శ్రీనివాస్మూసీ నది ప్రస్తుత దుస్థితికి ఒక్కరే కారణం కాదని, గత 70 ఏళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, టిడిపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలే ప్రధాన కారణమని కె.శ్రీనివాస్ అన్నారు. పాలకులు ఎలాంటి ప్రణాళిలు లేకుండా తమ ఇష్టానుసారంగా హైదరాబాద్ రూపు రేఖలు, భవిష్యత్తు నిర్ణయించే విధానాలు అమలు చేసిన కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. మూసీని హైదరాబాద్ ను విడదీసి చూడలేమని, హైదరాబాద్ జల వ్యవస్థ అంతా మూసీపై ఆధారపడి ఉందని,దీంతో మూసీ ప్రక్షాళనను హైడ్రాను వేరు చేసి కూడా చూడలేమని ఆయన చెప్పారు. మూసీని ప్రక్షాళనకు వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సిన ప్రభత్వం ఎవరు అడ్డం వచ్చినా వారిని తొక్కుకుంటూ ముందుకు వెళ్లాతామనే ధోరణిలో ఉండడం సరైంది కాదని శ్రీనివాస్ అన్నారు. నల్లగొండ రైతులు ఇటు హైదరాబాద్ ప్రజల మధ్య తగదాలు సృష్టించే విధంగా ప్రభుత్వం చర్యలు ఉండడం ఎవరికీ మంచింది కాదన్నారు. ఈ అంశంలో సిపిఐ మరింత కీలక పాత్ర పోషించడం ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించాలని శ్రీనివాస్ కోరారు.

పీపుల్స్ హైదరాబాద్ ప్లాన్ అవసరం : కె. నాగేశ్వర్ ప్రొఫెసర్ నాగేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ ప్రాజెక్ట్ చేపట్టాలన్నా ముందు డిపిఆర్ రూపొందించాల్సి ఉండగా అవేమి చేపట్టకుండా నేరుగా ప్రాజెక్టు అమలుకు చర్యలు తీసుకోవడం అవివేకమన్నారు. మూసీ ప్రాజెక్టు డిపిఆర్ను ముందు రూపొందించి, దానిని ప్రజల మధ్య పెట్టి దానిపై విస్తృతస్థాయిలో చర్చించి, తద్వారా వచ్చిన ప్రజాభి ప్రాయం మేరకు మూసీ పునరుజ్జీవనం చేపట్టాల్సిన అవ సరం ఉందన్నారు. హైడ్రా కమిషనర్ కంటే ముందు రిహాబిలిటేషన్ (పునరావాస కమి షనరు ప్రభుత్వం నియమించాల్సిందన్నారు. పౌరసమాజం, అనుభవజ్ఞులతో చర్చించి పీపుల్స్ హైదరాబాద్ ప్లాన్ను ప్రభుత్వం రూపకల్పన చేసి సమాజం ముందు చర్చకు పెట్టాలని సూచించారు.

బాధితులకు అండగా ఉంటాం: కె. నారాయణ డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కోసం సిపిఐ ఇరవై ఏళ్లుగా పోరాడుతోందన్నారు. మూసీ నది ప్రక్షాళనకు సిపిఐ ఎంత చిత్తశుద్ధితో కట్టు బడి ఉందో ఈ ప్రక్రియలో ఒక్క కుటుంబానికి కూడా అన్యాయం జరిగినా అంతే ప్రతిఘటిస్తామని స్పష్టం చేశారు. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

మూసీపునరు జ్జీవనానికి సమగ్ర ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందిస్తాం : కూనంనేని సాంబశివరావు కూనంనేని సాంబశివరావు అధ్యక్షపన్యాసం చేస్తూ మూసీ పునరుజీవానికి సిపిఐ కట్టుబడి ఉందని, ఇదే సమయంలో బాధితులకు సరైన న్యాయం జరగా ల్సిందేనన్నారు. మూసీ బాధితులు, హైడ్రా బాధితు లను అన్ని విధాలుగా ఆదుకున్న తర్వాతే ఏ చర్య లైనా తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన పలు ప్రతిపాదనలను సిపిఐ ఇప్పటికే సిద్ధం చేసిందని ఆయన వెల్లడించారు. "నీటి ప్రవాహానికి అడ్డంగా ఉ న్న ఇళ్లను తొలగించి నిరుపేదలకు సమగ్రమైన పరి హారం అందజేయాలి. స్థలాలు కొనుగోలు చేసి ఇళ్లను కట్టుకున్న మధ్యతరగతి ప్రజలకు పూర్తి నష్ట పరి హారం ఇవ్వాలి. ముందుగా బాధితులతో ప్రభు త్వం చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలి. అక్రమంగా పాట్లు, ఇళ్లు అమ్మిన వారిపై చర్యలు తీసుకుని వారి నుంచి ఆ సోమ్మును రిక వరీ చేసి బాధితులకు అందజేయాలి" అనే తదితర పలు ప్రతిపాదనలను సిపిఐ ఇప్పటికే సిద్ధంచేసిందన్నారు. సదస్సు ద్వారా వక్తలు, బాధితులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను క్రోడీకరించి మరింత సమగ్రమైన ప్రతిపాదనలను రూపొందించి సిపిఐ నాయకులు, మేధావులతో కూడిన ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని స్వయంగా కలిసి అందజేయనున్నట్లు సాంబశివరావు చెప్పారు.

ముందు ప్రభుత్వం మాగోడు పట్టించుకోవాలి : పలువురు బాధితులు తొలుత మూసీ బాధితుడు ప్రసాద్ మాట్లాడుతూ చైతన్యపురిలో 20 ఏళ్ల కింద తాను కొనుగోలు చేసిన స్థలం మూసీ పరివాహక ప్రాంతం(ఎఫ్ఎల్)లోకి వస్తుందా లేదా అని అధికారుల వద్దకు వెళ్లి విచారించానని, ఇందుకు సంబంధించి ఏలాంటి సమ చారం లేదని అధికారులు సమాధానం చెప్పారన్నారు. ఈ తర్వాతే తాను ఇళ్లు కట్టుకు న్నానని, ఇప్పుడు అధికారులు వచ్చి ఇది అక్రమం అంటూ మార్కు చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. మరో బాధితుడు చంద్ నాయక్ మాట్లాడుతూ 'మా బతుకులు బాగు పడకున్నా కోట్ల మంది జీవితాలు బాగుపడుతారంటే తాము త్యాగం చేయడానికి సిద్దంగా ఉన్నాం. తనకు 600 గజాలు స్థలం ఉంది. దీనికి నష్ట పరిహారంగా ఏమి ఇస్తుందో ప్రభుత్వం నిర్ధిష్టమైన ప్రణాళికలు సిద్ధంచేసి న్యాయబద్ధమైన పరిహారం అంద జేస్తే వదిలివేయడానికి సిద్ధంగా ఉన్నాం' అని చెప్పారు. అమీన్పూరు చెందిన హైడ్రా బాధితుడు శ్రీనివాస్ మాట్లాడుతూ తాను స్థలం కొనుగోలు చేసే ముందు 40 ఏళ్ల కింద నుంచి ఉన్న ఈసిలను పరిశీలించిన తర్వాత ఇళ్లు కొన్నానని, ఇప్పుడు అధికారులు అక స్మాత్తుగా వచ్చి అక్రమమని నోటీసులు ఇచ్చిన మరసటి రోజే తమ ఇంటిని కూల్చివేసి తమ కుటుంబాన్ని రోడ్డు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పరిరక్షణ అసో సియేషన్ కన్వీనర్ శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టనున్న మూసీ పునరుజ్జీవనం కార్యక్రమంలో నగరం వెలుపల ఉన్న ప్రాంతాల రైతులను, మూసీ పరిరక్షణ నాయకులను భాగస్వాములను చేయాలని డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే అభ్యర్థుల కనీస వయస్సు 21 ఏళ్ళకు కుదింపు



సిఎం రేవ ంత్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల, ప్రభుత్వ విద్యా ర్థులకు నాసిరకం భోజనాన్ని, ఆహార వస్తువు లను సరఫరా చేసే వారిని కటకటాలకు పంపిస్తా మని ముఖ్యమంత్రి హెచ్చరించారు. విద్యార్థు లకు సన్న బియ్యంతో మంచి ఆహారాన్ని పెట్టాల ని, దొడ్డుబియ్యం, కుళ్లిన కూరగాయాలతో భోజ నం పెడితే ఊరుకునే ప్రసక్తే లేదని సిఎం ఆగ్ర హం వ్యక్తం చేశారు. గురుకులాలను, ప్రభుత్వ పాఠశాలలను ఆయా జిల్లాలకు వెళ్లే ఐఎఎస్, ఐపి ఎస్, జిల్లా యంత్రంగంతో పాటు ప్రజాప్రతిని ధులు పర్యవేక్షించి, విద్యార్థులతో మాట్లాడాలని సూచించారు. ఈ పద్ధతులను పాటించని అధికా రులకు పదోన్నతులు, బదిలీలలో ప్రధానత్యను కల్పించే అంశాన్ని పరిగణలోకి తీసుకుంటామని హెచ్చరించారు. విద్యా వ్యవస్థలో సమూల మా ర్పులు తీసుకొచ్చి, భవిష్యత్తు బాటలు వేస్తున్నా మన్నారు. త్వరలోనే విశ్వవిద్యాలయల్లో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్, టీటింగ్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో 60లక్షల మంది విద్యార్థులు చదు వుతున్నారని, వారంతా తెలంగాణ సమాజ నిర్మా తలని అన్నారు. ఫుడ్ పాయిజన్ విద్యార్థులు ఆస్పత్రుల పాలైన ఘటనలు తాను వార్తల్లో చూస్తున్నానని, ఇలాంటివి పునరావృత్తం కావొద్దని సూచించారు. గురుకుల పాఠశాలలను త క్కువ అంచనా వేయొద్దని, తనతో పాటు మం త్రులు, అనేక మంది ఎంఎల్ఎలు, ఉన్నతాధికా రులుప్రభుత్వ పాఠశాలల నుంచే వచ్చారని సిఎం గుర్తు చేశారు. తెలంగాణ సమాజం వ్యసనాల వై పు వేగంగా వెళ్తుందని, గంజాయి, డ్రగ్స్ లాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్ట దెబ్బతిం టుందని, ఆ ప్రతిష్ఠ పునరుద్ధరించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని సిఎం అన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, ప్రభుత్వ పాఠశాల లపైన ఉన్న వ్యతిరేకతను దూరం చేయాల్సిన బాధ్యత టీచర్లపైనే ఉన్నదన్నారు. గురుకులాల్లో సన్నబియ్యంతో మంచి ఆహారం అందించాలనే ఉద్దేశంతోనే తాము సన్న వడ్లు పండించే రైతు లకు రూ.500 బోనస్ అందిస్తున్నామన్నారు. త మ ప్రయత్నాల్లో ఎన్ని అడ్డంకులు వచ్చినా, ముళ్ల కంచెను తొలగించి విద్యార్థులకు బంగారు బాట వేసే బాధ్యతను తాను తీసుకుంటానని విద్యా ర్థులు తనకు అండగా ఉండాలని కోరారు.విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిం దని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేళ్లుగా డైట్,కాస్మోటిక్ చార్జీలను పెంచలేదని, తాము అధికారంలోనికి వచ్చిన తర్వాతనే 40 శాతం డై ట్,కాస్మోటిక్ చార్జీలను పెంచామని గుర్తు చేశా రు. గత ప్రభుత్వం 5 వేల పాఠశాలలను మూ సి వేస్తే, తమ ప్రభుత్వం అన్ని శాసనసభ నియోజక వర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మి స్తున్నామనిపునరుద్ఘాటించారు. నాడు కెసిఆర్ మ నువడు పెంచుకున్న కుక్కపిల్ల చనిపోతే డాక్టర్లను జైలులో పెట్టారని, కానీ గురుకులాల్లో పిల్లలు చ నిపోతే కనీసం పట్టించుకోలేదన్నారు. గత సీఎం ను గురుకుల విద్యార్థులు ఒక్కసారైనా చూ శా రా?,ఆయనతో కరచలనం చేశారా?, కనీసం 'మీ మ్మల్ని' (విద్యార్థులను' ఎల్.బి స్టేడియంకు తీసు కొచ్చారా అని విద్యార్థులను సిఎం ప్రశ్నించారు.

మీ భవిష్యత్తులోనే రాష్ట్ర భవిష్యత్తుగా చూస్తాం : భట్టి విక్రమార్క ఎన్ని ఒడిదుడుకులనైనా ఎదుర్కొంటామని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్ని కోట్ల రూపా యాలైనా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క మల్లు అన్నారు. విద్యార్థుల భవిష్యత్తులోనే తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును చూస్తామ న్నారు. గత పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం హాస్ట లలో చదువుతున్న విద్యార్థులకు పోషకాహా రంకూడా అందించలేదని, మెస్ ఛార్జీలు, కాస్మో టిక్ చార్జీలు పెంచలేదని విమర్శించారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం



రాష్ట్ర అటవీశాఖ మంత్రి సుభోద్ అనియాల్ హాజర యా అధ్యక్షులు శ్రీనివాస్రెడ్డి సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ లేకపోవడం ప్రజాస్వామ్యా నికే ప్రమాదకరమని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ప్రత్యేక రక్షణ చట్టం, వేతన చట్టం, మీడియా కమిషన్ కోసం ఐజెయు కార్యాచరణను రూపొందించి పోరాటం చేపడుతుందని ఆయన ప్రకటించారు. జర్నలిస్టులకు 1955లో ఆనాటి పార్లమెంటు చేసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ యాక్ట్ను ప్రస్తుతం మరింత పటిష్టంగా రూపొంది చడానికి బదులుగా అందుకు విరుద్ధంగా కార్మిక చట్టాల కోడిఫికేషన్ పేరుతో దానిని పూర్తిగా



రద్దు చేయడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. కొత్తగా తెచ్చిన లేబర్ కోడ్ బిల్లును దేశవ్యాప్తంగా ఉన్న జర్న లిస్టులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని, ఐజెయు కూడా దీనిపై నిరసనలు, ఆందోళనలు చేపట్టిందని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతానికి పెండింగ్లో ఉన్న ఈ బిల్లును తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిం చటం శోచనీయమన్నారు. గత చట్టం స్థానంలోనే కొత్త చట్టం వస్తుందంటే గతం కంటే ఎక్కువ ఉప యోగాలు జర్నలిస్టులకు ఉండేలా బిల్లు ఉండాలి.తప్ప గతంలో ఉన్న సౌకర్యాలను, రక్షణలను తగ్గిస్తూ నిర్ణయాలు చేయడం తగదని ఆయన అన్నారు. ఎవరికోసం అయితే బిల్లు తేవాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదో సంబంధిత వర్గాలైన జర్నలిస్టు సమాజాన్ని, సంఘాలను విశ్వాసంలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. కచ్చితంగా జర్నలిస్ట్ సంఘాల అభిప్రాయాలకు తగిన ప్రాధా న్యత ఇవ్వాలని శ్రీనివాస్రెడ్డి డిమాండ్ చేశారు. గత 15ఏళ్ల కింద వర్కింగ్ జర్నలిస్టుల వేజ్ బోర్డు రద్దు అయిందని, నాటి నుండి నేటి వరకు వేజ్ బోర్డు గురించి పాలకులు పట్టించుకోకపోవడం జర్నలి స్టుల సంక్షేమం పట్ల పాలకులకు ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలియజేస్తుందన్నారు. వర్కింగ్ జర్నలి స్టుల చట్టాన్ని పునఃపరిశీలించడంతోపాటు జర్నలిస్టు లకు మేలు చేసే విధంగా చట్టాన్ని రూపొందించా లని శ్రీనివాస్ రెడ్డి కోరారు. సమావేశంలో ఐజెయు సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్మూ, మాజీ అధ్యక్షులు ఎస్ఎన్.సిన్హా, దేవులపల్లి అమర్, ఐజేయు కార్యదర్శి జయ్సింగ్ రావత్, ఉత్తరాఖండ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉమాశంకర్ మోహతా, గిరీష్ పంత్, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఎ. మాజీద్, కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్కుమార్, తెలం గాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (టియు డబ్ల్యుజె) అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్య దర్శి కె. రాంనారాయణ, ఎపియూడబ్ల్యూజె అధ్య క్షులు ఐ.వి.సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలను బలపర్చండి

- సీపీయం పార్టీకి విడివిడిగా విరాళాలు ఇవ్వండి



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : ప్రజా పోరాటాలను బలపర్చుండానికై సీపీయం పార్టీ రాష్ట్ర మహాసభలకు విడివిడిగా విరాళాలు ఇవ్వాలని సీపీయం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది. జనవరి 25 నుంచి 28 వరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో సీపీయం పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భంగా ఈరోజు సీపీయం పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ఇంటింటికి సీపీయం ప్రచారం నిర్వహించి విడివిడిగా విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీయం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలైన పారిశ్రామిక, వ్యవసాయ రంగాయాలను దివాలా తీసేల చేశాయన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షల మారిందన్నారు. ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయని ఆయన అన్నారు. ప్రజలు చమటోడ్చి నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడా కార్పోరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మేస్తుందాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులపై, రాష్ట్రాల హక్కులపై, రాజ్యంగంపై దాడి జరుగుతుందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేద, మద్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ రంగ రక్షణ కోసం సీపీఐ (ఎం) ఉద్యమిస్తుంది. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను లేబర్ కోడ్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు అనేక ఆశలు పెట్టుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. హామీల అమలుకోసం సిపిఐ(ఎం) ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీలంగా పోరాడుతుందన్నారు. సమస్యలపై ప్రజలను సంఘటితపర్చుతూ, లౌకిక, ప్రజాస్వామ్య, విలువల పరిరక్షణకై మరియు అవినీతి, అధిక ధరలు, నిరుద్యోగంకు వ్యతిరేకంగా, కార్మిక, రైతాంగ హక్కుల రక్షణ కోసం, కనీస వేతనాల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ(ఎం)ను ఆదరించి, అండగా నిలబడతారని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లాలో సింగూర్ జలాలు సాగు, త్రాగుకు ఇవ్వాలని, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని సిపిఐ(ఎం) పోరాడిందన్నారు. మెట్రోరైల్ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు పొడగించాలని పటాన్చెరు నుండి సంగారెడ్డి వరకు సిపిఎం పాదయాత్ర నిర్వహించిందన్నారు. . విద్యా, వైద్యం, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కాలుష్యం, రోడ్లు, నిమ్స్, భూములు కోల్పోయిన నిర్వాసితుల రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, రైతాంగ, కార్మిక సమస్యలు, విద్యార్థులు, యువకులు, మహిళలు, ప్రజల సమస్యల పరిష్కారానికై నిత్యం పోరాడుతూ ముందుకు సాగుతున్న సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకురాలు మనీ, పద్మ, రమా, సుజాత, రజిత, మల్లమ్మ, ఎల్లమ్మ, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్




మెదక్,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల పరిధిలోని దండుపల్లి సమీపంలో గంజాయి విక్రయిస్తున్నారని పోలీసులకు సమాచారం రాగ, సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గంజాయి విక్రయిస్తున్న బీహార్ మరియు ఒడిషా రాష్ట్రానికి చెందిన రంజన్ కుమార్, శ్రీధర్ ల నుంచి 10 కిలోల 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులకు గంజాయి అలవాటు ఉండడంతో అలాగే సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దండుపల్లి, మనోహరాబాద్ చుట్టూ ఉన్న పారిశ్రామిక వాడలలో పనిచేసే యువకులకు విక్రయించాలని నిర్ణయించుకొని గంజాయిని అమ్మడం మొదలు పెట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ క్రమంలో భాగంగా జీడిపల్లి శివారులో గల జాతీయ రహదారి-44 సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఇరువురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియాతో తెలిపారు. అలాగే ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగకృష్ణ, ఎస్సైలు శివానందం, సుభాష్ గౌడ్ లను మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు.

# మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి






హత్నూర,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 16న పి ఎస్ ఆర్ గార్డెన్ సంగారెడ్డి లో నిర్వహించ తలపెట్టిన మాలల ఆత్మీయ సమ్మేళనాకి ఎమ్మెల్యేలు వివేక్, ఆర్ కె నాగరాజ్, అంబేద్కర్ వాదులు రేంజర్ల రాజేష్, మందల భాస్కర్, లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నందున మండలంలో ఉన్నటువంటి అంబేద్కర్ వాదులు కార్మికులు కర్షకులు ప్రతి మాల కుల ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో హాజరై మాలల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ, ప్రభు, పాలంచ సుధాకర్, నర్సింలు, అమృత్ రావు, మహిపాల్, లక్ష్మీనారాయణ, వీరస్వామి, మాణిక్యం, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా పగడ్బందీగా నిర్వహించాలి

- అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి
- అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో పరీక్ష కేంద్రం కు రావాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : టీజీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు సూచించారు. బుధవారం టిజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్,స్ట్రాంగ్ రూమ్, జాయింట్ కస్టోడియన్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, డిఓ, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్ తో నిర్వహించిన ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తేది 17.11.2024 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష ( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు), సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ -2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్ష ( పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని, తేది 18.11.2024 న ఉదయం 10. 00 గంటలనుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని కలెక్టర్ తెలిపారు. టిజిపిఎస్సి గ్రూప్ - 3 పరీక్షలు సజవుగా,ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడరు అని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో 15123 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్3 పరీక్ష రాస్తున్నారని వీరి కోసం 49 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు ‿ ¡) నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు (¡¡) పెన్సిల్ %ు% ఎరేజర్ (%ఱ%) హాల్ టికెట్‌ను దానిపై అతికించిన ఫోటో (%ఱఉ%) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో , ఐడి కార్డ్‌ని మాత్రమే పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్లాలి. అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే వ్రాయాలి. సెల్ఫోన్, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. పరీక్ష జరిగేటప్పుడు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, పరీక్ష ఎంట్రెన్స్ గేట్, పరిష కేంద్రాలు టేబుల్, చేర్స్ సానిటైజ్ చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలన్నారు, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఏఎన్ఎం, మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , అదనపు ఎస్పీ సంజీవరావు, జాయింట్ కస్టోడియన్, చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వేలో వ్యక్తిగత వివరాలు సేకరించొద్దు

- ప్రజల సందేహాలను అఖిలపక్షంలో ప్రభుత్వం నివృత్తి చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్



సంగారెడ్డి,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వే పేరుతో వ్యక్తిగత వివరాలు సేకరించడం తగదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తెలిపారు. దేశ జనాభా లెక్కల్లో కులగణన చేర్చాలనే చర్చ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నదన నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సర్వే పత్రంలో కులంతోపాటు ఆస్తులు, రాజకీయ, వ్యవసాయ భూములకు సంబంధించిన వ్యక్తిగత వివరాలతో కూడిన ప్రశ్నలున్నాయని వివరించారు. ఆ వివరాలు ఇవ్వడానికి పలు అనుమానాలు, వ్యతిరేకత ప్రజల్లో వ్యక్తమవుతు న్నాయని తెలిపారు. అటువంటి ప్రశ్నలను మినహాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. వ్యక్తిగత ప్రశ్నలకు సంబంధించిన వివరాలు వెల్లడించడానికి ప్రజలు విముఖత వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని చోట్ల ఎదురు తిరుగుతున్నట్టు, దాడులు చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని తెలిపారు. రేషన్ కార్డులు తొలగించడానికి, సంక్షేమ పథకాలు రద్దు చేయడానికే ఈ సర్వే చేస్తున్నారంటూ ప్రజల్లో సందేహాలు రేకెత్తుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని చోట్ల సర్వే చేస్తున్న వారిని వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లను అనుమానించే సందర్భాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. అందువల్ల పై అంశాలపై ప్రభుత్వం స్పందించి, అఖిలపక్ష సమావేశం నిర్వహించి సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.

# ఘనంగా బాలాల దినోత్సవం



సదాశివపేట,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : బాలల దినోత్సవం సందర్భంగా గురువారం నాడు సదాశివపేట పట్టణములోని శ్రీ భాష్యం స్కూల్ లో నిర్వహించిన బాలల నృత్యాల కార్యక్రమంలో చెర్మెన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు.ఈ ససందర్భంగ ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అంటూ బాగా చదువుకొని, తల్లిదండ్రులకు, సమాజంకు, దేశానికి మంచి పేరు తెచ్చుకోవాలని చెడు అలవాటులకు దూరంగా ఉండి మంచి అలవాట్లను నేర్చుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రాంరెడ్డి,స్కూల్ చెర్మెన్ అశోక్ కుమార్ ,స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట్ నాయుడు, ఏ ఎం సి చెర్మెన్ ప్రభు, కాంగ్రెస్ పట్టణ,మండల అధ్యక్షులు, సత్యనారాయణ, చాట్ల సిద్దన్న,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అందరూ బ్యాంకుల పట్ల,సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- సదాశివపేట ఎస్బిఐ మేనేజర్ నాగేందర్**





సదాశివపేట,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పునరస్కరించుకొని పైలా ఉడాన్ కార్యక్రమంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులు అందరికీ గొడుగులు, ఉచిత ఎస్బిఐ అకౌంట్లు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సదాశివపేట మండలంలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ నాగేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్తులు అందరూ కూడా బ్యాంకు పట్ల అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలని చెప్పారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు చెప్పమంటే చెప్పకూడదని తెలపడం జరిగింది. విద్యార్థి దశ నుంచి పొదుపును అలవాటు చేసుకుని మీ యొక్క బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు జమ చేసుకోవాలని కోరారు. ఇందుకోసమే మీ అందరికీ కూడా జీరో అకౌంట్ లో ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సదాశివపేట మండల ఎంఈఓ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ కూడా ఉచిత అకౌంట్ ఓపెన్ చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఉచిత అకౌంట్లు , విద్యార్థులందరికీ గొడుగులు అందజేసిన ఎస్బిఐ మేనేజర్ వారి బృందానికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కమిటీ చైర్మన్ అమృతమ్మ, బీడీఎం విన్సెంట్,సదాశివపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బింబాదర్ చారి, వెంకటేశం, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

---

## ఓపెన్ జిమ్ కొరకు స్థల పరిశీలన చేసిన మున్సిపల్ చైర్మన్




నర్సాపూర్,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ పురపాలిక చైర్మన్ దుర్గప్ప, అశోక్ గౌడ్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం యందు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుటకు స్థల పరిశీలన చేసినారు. త్వరలోనే జిమ్ పరికరాలు తెప్పించి ఏర్పాటు చేస్తామని తెలిపినారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల పాఠశాల పరిసరాలలో గల పిచ్చి మొక్కలను తొలగించి, గుంతలను పూడ్చివేసి, మొరము వేయడమైనది. కాలేజ్ ప్రిన్సిపల్, బాలికల పాఠశాల హెడ్మాస్టర్ సూచనల మేరకు శిథిలావస్థలో గల ఉపయోగంలో లేని బాలికల టాయిలెట్స్ ను కూల్చివేయడం అయినది. మంచినీటి సౌకర్యం లేని బాలికల టాయిలెట్స్ కి అందుబాటులో నిరుపయోగంలో గల బోరు మోటర్ సంబంధిత పరికరాలు, వైరు సమకూర్చి పునరుద్ధరణ చెయబడింది త్వరలో పురపాలక సంఘం నుండి నల్ల కనెక్షన్ఇ ప్పించగలమని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల హెడ్మాస్టర్ పురపాలిక సిబ్బంది పాల్గొనడం జరిగింది.

---

# ఉత్తమ విద్యార్థులకు పెన్షనర్స్ అసోసియేషన్ బహుమతుల ప్రధానం




రామచంద్రాపురం,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : చిల్డ్రన్స్ డే సందర్భంగా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుల నాగులపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉత్తమ విద్యార్థులకు రామచంద్రాపురం ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం చేశారు. 2023-24 సంవత్సరం కు చెందిన పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన మధుసూదన్, శాలిని, శ్రావణి, ఆకాష్, కీర్తన, కీర్తన, నాదిని అనే ఏడు మంది విద్యార్థులకు పెన్షన్ అసోసియేషన్ సభ్యులు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు నాగభూషణం, రాములు, మోహన్ రెడ్డి, శంకర్, బసవరాజ్, విట్టల చారి, శర్మ, రాఘవేంద్ర చారి, ప్రతాప్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, గోపాల్, శ్రీరామ శాస్త్రి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

---

## దైవ సేవలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్



సదాశివపేట,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : గ్రామ ప్రజలంతా ఐకమత్యంగా ఉండి దేవాలయాలను పునర్నిమించుకోవడం భక్తులకు ఆధ్యాత్మిక చింతన కలుగజేస్తుందన్నారు. ఆలయ నిర్వహకులు శాసనసభ్యులు గారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇట్టి పోచమ్మ గుడి నిర్మించినందుకు గ్రామ ప్రజలందరినీ అలాగే అలయ నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోల్ల ఆంజనేయులు, మాజీ సర్పంచులు కరుణాకర్, లక్ష్మారెడ్డి, సొసైటీ డైరెక్టర్ విట్టల్రెడ్డి మండల నాయకులు కుమ్మరి నర్సింహులు, చిక్కుల మల్లేశం తదితరు నాయకులు పాల్గొన్నారు.

---

## రాయిలాపూర్ అంగన్వాడి సెంటర్ లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



కౌడిపల్లి,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : కౌడిపల్లి మండలం రాయి లాపూర్ అంగన్వాడి సెంటర్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత మొదటి ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. చిన్నారులతో టీచర్ బోధన చేశారు. చిన్నారులకు చిత్రలేఖనం, ఆట పాటల పోటీలు నిర్వహించి ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్ వేజర్ లక్ష్మి మాట్లాడుతూ... భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని ప్రతి ఏటా నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామని గుర్తు చేశారు. బాలల దినోత్సవం ప్రాముఖ్యత గురించి వివరించారు. చదువు అంటే కేవలం పుస్తకాలు చదవడమే కాదని, ఆటలు, పాటలు, చిత్ర లేఖనం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు కూడా విద్యలో భాగమేనని అన్నారు. చిన్నారులకు మొబైల్ ఫోన్కు దూరంగా ఉండి పుస్తకానికి దగ్గర అవ్వాలని కోరారు. చిన్నారులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్య సాధన కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి. సూపర్ వేజర్ లక్ష్మి, విద్యార్థులు, తదితరులు హాజరయ్యారు.

---

# పిల్లలకు బాల్యం చాలా విలువైనది

**- సహారా ప్రైమరీ రిహబిలేషన్ సెంటర్ లో సేవలు భేష్.**

**- బాలల దినోత్సవ వేడుకలలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : పిల్లలకు బాల్యం చాలా విలువైనదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. స్థానిక సంగారెడ్డి పట్టణంలో సహారా ప్రైమరీ రిహాబిలిటేషన్ సెంటర్లో బాలల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనారు. పిల్లలకి పువ్వులు, పుస్తకాలు, చాక్లెట్లు, అందిస్తూ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల సంతోషమే మన అభివృద్ధికి కీలక చిహ్నం అందుకే వారి బాల్యాన్ని పరిరక్షించాలనే కర్తవ్యాన్ని మనందరం నెరవేర్చాలి అని సూచించారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ పిల్లలకి అందుతున్న సేవల్లో తమ వంతు బాధ్యతగా పాలు పంచుకోవాలని అన్నారు. పిల్లలకు బాల్యం చాలా విలువైనదని అన్నారు. ఈ రిహాబిలిటేషన్ సెంటర్లో 30 మంది దివ్యాంగ పిల్లలకు రకరకాల సేవలందించడం మానవత్వానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సహారా ప్రైమరీ రిహబిలేషన్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## నేటి బాలల చేతుల్లోనే... రేపటి మన దేశ భవిష్యత్






సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి పట్టణంలో బాలల దినోత్సవం సుగంధర్బంగా సన్ రైస్ స్కూల్ లో ప్రిన్సిపాల్ సాయి బాబా ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలల చేతుల్లోనే రేపటి మన దేశ భవిష్యత్ ఉందని అన్నారు. చిన్నారులు మంచి పౌరులుగా ఎదిగేలా పాఠశాలల్లో చక్కని పునాదులు వేయాలని అభిప్రాయపడ్డారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం చిన్నారులకు బహుమతులు అందించారు. .ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవం

**- జిల్లా న్యాయసేవాదికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ రమేష్**




సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయసేవాదికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ రమేష్ పాల్గొని బాలలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు వ్యాస రచన, చిత్ర లేఖనం, వక్తృత్వ పోటీలు నిర్వహించడం ఎంతో స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ చూపిన పిల్లలకు జడ్జి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక అంగన్వాడీ చిన్నారులు, వివిధ రకాల రాష్ట్రాల ప్రజల వేషధారణ తో ఆకట్టుకోవడం జరిగింది. చిన్నారులను అభినందించి బహుమతులు అందజేశారు అదే విధంగా కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి గారు పాల్గొని పిల్లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ బాలల దినోత్సవం సందర్భంగా ఆపద లో ఉన్న లేదా ఇబ్బందులలో ఉన్న పిల్లలకు మనం సహాయం చేయాలి అన్నారు. ఏదైనా ఆపదలో ఉన్న పిల్లల సమాచారం మీకు తెలిసిన 1098 చైల్డ్ హెల్ప్ లైన్ లేదా 181 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి రత్నం, స్థానిక సిడిపిఓ చంద్రకళ, పాఠశాల ప్రధానోపధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గొల్ల కురుమలు కాలం నెంబర్ 11లో గొర్రె కాపరులుగా నమోదు చేసుకోవాలి

**- హస్నాబాద్ గ్రామ కుర్మ సంఘం అధ్యక్షులు ఏడాకులపల్లి మోహన్**



రాయికోడ్,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేలో గొల్ల కురుమలు సర్వే ఫారమ్ లోని 11కాలంలో బిసి(బి )గొర్రె కాపరులుగా నమోదు చేసుకోవాలని కురుమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, అంతర్జాతీయ గొర్రె పెంపకం దారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్ కురుమ ఆదేశాల మేరకు గొల్ల కురుమలకు విజ్ఞప్తి చేసినట్టు హస్నాబాద్ గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు ఏడాకులపల్లి మోహన్ తెలిపారు. తమ కుల వృత్తిని తప్పక నమోదు చేసుకోవాలని కోరారు. సర్వే అధికారులకు పూర్తిగా సహకరించి తమ కుటుంబ వివరాలన్నీ నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం గొల్ల కురుమలకు అన్ని విధాలా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు




జహీరాబాద్,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిగ్వాల్‌లో గురువారం బాలల దినోత్సవం 2024ను మండల విద్యాశాఖాధికారి మహమ్మద్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. విద్యార్థులకు ఆటలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాలలో పండుగ వాతావరణం ఏర్పడిందని ఆయన ప్రసంగించారు. జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి అని మరియు బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్ర్యం కోసం దేశానికి జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించారని ఆయన అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో నవంబర్ 14, 1889న జన్మించిన నెహ్రూ విద్య యొక్క ప్రాముఖ్యతను విశ్వసించారు. భారతదేశంలో అనేక విద్యాసంస్థలను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారు. అతను పిల్లలను ఇష్టపడేవాడు వారిచే "చాచా నెహ్రూ" అని ప్రేమగా పిలిచేవారు. విద్యను మెరుగుపరచడానికి మరియు దేశవ్యాప్తంగా ఉన్న పిల్లల జీవితాలను ఉద్ధరించడానికి ఆయన చేసిన ప్రయత్నాలలో యువ తరం పట్ల ఆయనకున్న గాఢమైన ఆప్యాయత ప్రతిబింబిస్తుంది. పిల్లలే దేశ భవిష్యత్తు అని నెహ్రూ విశ్వసించారు మరియు వారి శ్రేయస్సు మరియు అభివృద్ధికి ఉద్దేశించిన కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయించారు. అందుకే ఆయన జన్మదినమైన నవంబర్ 14ని భారతదేశంలో బాలల దినోత్సవంగా జరుపుకుంటారు, ఆయన వారసత్వాన్ని మరియు పిల్లల పట్ల ప్రేమను గౌరవిస్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాలసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా



సంగారెడ్డి,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండలంలో నిజాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా ఐకమత్యంగా ఉండి దేవాలయాలను పునర్నిమించుకోవడం భక్తులకు ఆధ్యాత్మిక చింతన కలుగజేస్తుందన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చింత ప్రభాకర్ ను శాలువాతో సన్మాంచారు. కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపిటిసి మాధవరెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడిల సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోల్ల ఆంజనేయులు, మాజీ సర్పంచులు కరుణాకర్, లక్ష్మారెడ్డి, సొసైటీ డైరెక్టర్ విట్టలెడ్డి, మండల నాయకులు కుమ్మరి నర్సింహులు, చిక్కుల మల్లేశం ,తదితరు నాయకులు పాల్గొన్నారు.

# సర్వేలో ఎలాంటి తప్పులు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి



సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేటలో గురువారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాల నమోదును, ధాన్యం సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే ఫారములు క్షుణ్ణంగా నింపే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారములను తప్పు లేకుండా నమోదు చేయాలని అన్నారు. సర్వే లక్ష్యాలు నెరవేర్చే బాధ్యత ఎన్యూమరేటర్ల దేనని, చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్ళాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్యూమరేటర్లు సర్వేలో క్వాలిటీ తో పాటు క్వాంటీటి ని కూడా ఫోకస్ చేసుకుంటూ ఇంకా జరుగబోయే రోజులో కూడా ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలన్నారు. సర్వేకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్ లలో ఎన్యూమరేటర్లు ద్వారా సర్వే ప్రక్రియ కొనసాగించాలన్నారు. ప్రజలు సరైన సమాచారాన్ని ఇచ్చి సర్వే సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేవదాస్, ఎంపీడీఓ సురేందర్ రెడ్డి, ఏ ఇ ఓ లు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిణులకు మంత్రి బహుమతులు అందజేత



అందోల్,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : ఆందోల్ లోని ప్రభుత్వ గురుకుల పాఠశాల, గర్ల్స్ జూనియర్ కాలేజీలో జరిగిన టెంత్ జోనల్ లెవల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థిణులకు మంత్రి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, విద్యార్థులే దేశ భవిష్యత్ నిర్మాతలని అందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియ జేశారు. అమ్మాయిలు అబ్బాయిల కన్నా ఏమి తక్కువ కాదు అని, అమ్మాయిలు అధైర్యం, అభద్రతకు గురికాకూడదని అన్నారు. కాన్ఫిడెంట్‌గా అన్నిరంగాల్లో ముందుకెళ్లాలి. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించాలన్నారు. జీవితంలోనైనా గెలుపోటములు సహజం. స్పోర్టీవ్‌గా తీసుకుని ముందుకెళ్లాలని సూచించారు. ప్రతి స్టూడెంట్ తమకు నచ్చిన ఆటలు ఆడాలని, క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు ఫిజికల్‌గా, మెంటల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారని ఆయన తెలియ జేశారు. ఇవన్నీ ఇప్పటి జీవన విధానంలో చాలా అవసరం. జీవితంలో ఎదగటానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అమ్మాయిలు చదువుల్లో, ఆటల్లో రాణించడంతో పాటు సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక, సమకాలిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. తల్లిని, తండ్రిని, గురువులను జీవితాంతం మరవకూడదని మన కల్చర్ చెబుతోంది. మీరంతా దాన్ని పాటించాలని అన్నారు.

# నేటి బాలలే.... రేపటి పౌరులు...







**ఇంద్రకరణ్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవం**

సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : కంది మండలంలోని ఇంద్రకరణ్ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి బాలలే.... రేపటి పౌరులు...అని నేటి బాలల చేతుల్లోనే రేపటి మన దేశ భవిష్యత్తు ఉందని అన్నారు..చిన్నారులను మంచి పౌరులుగా ఎదిగేలా పాఠశాలలో చక్కని పునాదులు వేయాలని అభిప్రాయపడ్డారు..చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. మండల ప్రజా పరిషత్ స్కూల్ ఇంద్రకరణ్ పాఠశాల యందు చాచా నెహ్రూ జన్మదిన వేడుకలు కన్నుల పండుగా చిల్డ్రన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, సరితా, స్వరూప పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com